## పెన్షన్ విధానం అమలు చేయండి

- చంద్రబాబుకు

మాజీ ప్రజాప్రతినిధుల లేఖ

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

రాష్ట్రంలోని మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ కార్యవర్గ సమావేశం ఒక లేఖ పంపింది. విజయవాడ డివి మ్యానర్ హోటల్‌లో ఏపి మాజీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ కార్యవర్గ సమావేశం ఫోరమ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవి శివారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఫోరమ్ గౌరవ సలహాదారులు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఫోరమ్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందరరావు, ఫోరమ్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఫోరమ్ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే అంబటి హరిప్రసాద్ హాజరయ్యారు. ప్రధానంగా మాజీ ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం చర్చించింది. గత నాలుగేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో మాజీ ప్రతినిధులకు ఇస్తున్న తరహాగా మన రాష్ట్రంలోని మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ విధానం అమలు, సక్రమంగా అందరికీ మందుల పంపిణీ, తిరుపతి తదితర దేవస్థానాల్లోనూ, ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ, డిల్లీతోపాటు ఇతర నగరాల్లోనూ వసతి, ప్రోటోకాల్ ప్రకారం తగిన గౌరవం, ఫోరమ్ కార్యకలాపాల నిర్వహణకుగానూ అసెంబ్లీ ప్రాంగణంలో ప్రత్యేక గది సౌకర్యం, తగిన సిబ్బంది నియామకంపై సమావేశం చర్చించింది. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు లేఖ రాశారు.

# కృష్ణా బోర్డును శ్రీశైలంలో ఏర్పాటు చేయాలి

- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి
- అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలి
- మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డె శోభనాద్రీశ్వరరావు

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా రావాలంటే కృష్ణా యాజమాన్య బోర్డును ఉమ్మడి కర్నూలు జిల్లాలోని శ్రీశైలంలో పెట్టాలని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. రాయలసీమతో పాటు రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, వాటికి నిధులు కేటాయించాలని కోరారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అధ్యక్షతన కర్నూలు సూరజ్ గ్రాండ్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో శోభనాద్రీశ్వరరావు మాట్లాడారు. శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కోసం వందల టిఎంసిల నీళ్ల వాడేస్తోందని, మన ప్రభుత్వం ఎందుకు కట్టడి చేయడం లేదని ప్రశ్నించారు. వేసవిలో నీటి సమస్య వస్తే ఎలా అధిగమిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం జలాశయంలో ఏర్పడిన భారీ గొయ్యి వల్ల జలాశయానికి ప్రమాదం ఉందని నిపుణుల కమిటీలు చెబుతున్నా జగన్, చంద్రబాబు ఇద్దరికీ పట్టలేదన్నారు. చంద్రబాబు దూరదృష్టి ఉన్న వ్యక్తి అయినా వ్యవసాయం, రైతులపై కంటే విదేశీ పెట్టుబడులు, పారిశ్రామికవేత్తలపైనే ఆసక్తి ఉందని విమర్శించారు. ప్రయివేటు రంగంతోనే అభివృద్ధి అనే ఆలోచనలో వెళుతున్నారన్నారు. పోలవరాన్ని కేంద్రమే పూర్తి చేస్తుందని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీర్మానం చేస్తే ఇరిగేషన్ కాంపొనెంట్‌కు మించి ఇవ్వబోమని, హోదా కాకుండా ప్యాకేజీ ఇస్తామని చంద్రబాబు సమ్మతితోనే మోడీ ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు. అమరావతిలో ఇప్పటికే ప్రభుత్వ భవనాలు నిర్మించి ఉన్నా మళ్లీ రూ.40 వేల కోట్లతో ఐకానిక్ భవనాలను నిర్మిస్తామంటున్నారని, అవసరం లేని వాటి మీద కాకుండా అవసరం ఉన్న వాటి మీద ఖర్చు చేయాలని కోరారు.

టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలైనా కర్నూలులో హైకోర్టు బెంచి భవనాల నిర్మాణానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. గోదావరి నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకురావడం ఆచరణ సాధ్యం కాదని, అవసరం లేనిదని చెప్పారు. పట్టిసీమ నుంచి గోదావరి జలాలను తీసుకొచ్చి నాగార్జున సాగర్ ఆయకట్టుకు వాడుకోవచ్చని, ఆ దిశగా అన్ని సంఘాలతో చర్చించాలని కోరారు. మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చినా గుండ్రేవులకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. విజన్ 2047 పేరుతో మాటలు కోటలు దాటుతున్నాయన్నారు. సామాన్యులకు ఉపయోగపడే పనులు చేయాలని, ఆ దిశగా ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి అందరూ కృషి చేయాలని కోరారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. ఏపి అంటే అమరావతి, పోలవరం అనే ఆలోచనను మానుకోవాలని సూచించారు. ఏపి సీడ్ కార్పొరేషన్, టెస్టింగ్‌ల్యాబ్, కమిషనరేట్ రాయలసీమలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కుందూ వెడల్పు పేరుతో లక్షల ఎకరాల ఆయకట్టును నాశనం చేయాలనే చర్యలను మానుకోవాలని కోరారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ.. కర్నూలు నిత్యం కరువు ప్రాంతంగా ఉందని, పాలకుల నిర్లక్ష్యం వల్ల వలసలు పోతున్నారని తెలిపారు. ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన వారికి ఉపాధి లేకుండా పోతోందన్నారు. రాబోయే కాలంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ కరువుతో అనంతపురం జిల్లాలో ఎడారి ఛాయలు వస్తున్నాయన్నారు. హంద్రీనీవా పంట కాలువలు పూర్తి చేసి రైతులకు నీళ్లివ్వాలని కోరారు. సమావేశంలో జల సాధన సమితి అధ్యక్షులు రామ్ కుమార్, విద్యావంతుల వేదిక నాయకులు జి.భాస్కర్ రెడ్డి, ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం పాల్గొన్నారు.

## నిన్ను చంపేస్తాం..

- ప్రజాశక్తి విలేకరిపై టిడిపి నేత దాడి
- మంత్రిపై వార్తలు రాస్తే చంపుతానంటూ బెదిరింపులు

**ప్రజాశక్తి - పార్వతీపురం**

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి మల్యాడ రామారావుపై ఆ మండల టిడిపి అధ్యక్షులు, ఎ.వెంకంపేట గ్రామానికి చెందిన గుల్ల వేణుగోపాలనాయుడు దాడికి పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. 'నిన్ను వదలను... ఎప్పటికైనా చంపేస్తాను' అంటూ ఆగ్రహంతో ఊగిపోతూ బెదింపు చర్యలకు పాల్పడ్డారు. మళ్లీ చెబుతున్నా 'మా పార్టీపైగానీ, మా మంత్రిగారిపైగానీ వార్తలు రాస్తే.... మీ ఇంటికి వచ్చి చంపేస్తాను.... ఏమనుకుంటున్నావో నా సంగతి నీకు పూర్తిగా తెలియనట్టుంది. నీ భార్య, పిల్లలకు కూడా దక్కవు' అంటూ విలేకరి తలపై కొట్టారు. విలేకరి తన విధి నిర్వహణలో భాగంగా మండలంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు తెలుసుకునేందుకు ఆదివారం ఉదయం ఇంటి నుండి బయలుదేరారు. ఎ.వెంకంపేట – కాశీపట్నం మార్గమధ్యలో జరుగుతున్న నిర్మాణ పనుల వద్దకెళ్లారు. అప్పటికే అక్కడున్న వేణుగోపాలనాయుడిని పలకరించారు. రోడ్డు పనుల ఫొటో తీసుకుంటానంటూ వేణుగోపాలనాయుడి అనుమతి కోరారు. వేణుగోపాల నాయుడు ఇందుకు నిరాకరించడమే కాకుండా... వెంటనే బూతు పురాణం అందుకుని దుర్భాషలాడుతూ.. 'మా మంత్రి గారిపైనే వార్తలు రాస్తావా? అంటూ అసభ్యకరమైన పదజాలంతో రామారావుపై దాడికి పాల్పడ్డారు. 'నేను రాసింది మంత్రిపై కాదు... ఎన్నికల కోడ్ అమలు తీరుపైన' అంటూ విలేకరి సముదాయించినప్పటికీ వేణుగోపాలనాయుడు మాత్రం తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. 'మాపైన వార్తలు రాయడానికి విలేకర్లంతా భయపడతారు... ఎవరికీ లేని బాధ నీకెందుకు' అంటూ రామారావుపై దౌర్జన్యానికి దిగారు. దీంతో మక్కువ పోలీసు స్టేషన్‌లో వేణుగోపాల నాయుడిపై బాధితుడు రామారావు ఫిర్యాదు చేశారు. తనపై దాడి చేయడమే కాకుండా, చంపుతానంటూ బెదిరించిన వేణుగోపాలనాయుడిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు వేణుగోపాలనాయుడి నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని ఈ ఫిర్యాదులో కోరారు. టిడిపి నేత దాడి నేపథ్యంలో విలేకరి మల్యాడ రామారావును ప్రజాశక్తి ఎడిటర్ బి తులసీదాసు ఫోనులో పరామర్శించారు. ప్రజాశక్తి కుటుంబం, మిగతా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ప్రజాస్వామ్య శక్తులు సంఘీభావంగా నిలుస్తాయని ధైర్యం చెప్పారు. రామారావుపై దాడిని విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన పలు జర్నలిస్టు సంఘాల నాయకులు ఖండించారు.

**ఎపిడబ్ల్యుజెఎఫ్ ఖండన**

మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి మల్యాడ రామారావుపై ఆ మండల టిడిపి అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అధికార పార్టీ నాయకుల తప్పొప్పులను ప్రజలకు తెలియజేయడం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రధాన విధి అని, ఈ విధిని నిర్వహిస్తున్న విలేకరిపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని, దీనిని ఫెడరేషన్ తరపున ఖండిస్తున్నామని పేర్కొన్నారు. టిడిపి నాయకుడు వేణుగోపాల్ నాయుడుపై తక్షణం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ దాడిని వ్యతిరేకిస్తూ ఎక్కడికక్కడ నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# శనగ రైతుకు 'ధరా'ఘాతం

- అధిక వర్షపాతంతో తగ్గిన దిగుబడులు
- ఎకరాకు మూడు నుంచి ఐదు క్వింటాళ్లు
- పెట్టుబడులు కూడా దక్కని వైనం

పెద్దపసుపుల్లో పంట నూర్పిడి పనుల్లో రైతులు

**ప్రజాశక్తి – కడప ప్రతినిధి**

శనగ రైతును ధరాఘాతం వెంటాడుతోంది. గతేడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో కురిసిన అధిక వర్షాల కారణంగా తెగుళ్ల సోకడం, దిగుబడి తగ్గడంతో అన్నదాతలు నష్టాలను మూటగట్టుకున్నారు. వైఎస్ఆర్ జిల్లాలో 2.05 లక్షల ఎకరాలు, కర్నూలులో 80 వేలు, అనంతపురంలో 1.5 లక్షలు, ప్రకాశంలో రెండు లక్షల ఎకరాల్లో శనగ పంట ప్రతి ఏటా సాగు చేస్తారు. 2024-25 రబీ సీజన్‌లో వైఎస్ఆర్ జిల్లాల్లో 1.62 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అధిక వర్షపాతంతో పాటు మంచుకురవడంతో పంట తెగుళ్ల బారిన పడింది.ఎకరా సాగుకు కనిష్టంగా రూ.25 వేలు, కౌలు రైతులకు మరో రూ.15 వేలు అదనంగా ఖర్చవుతుంది. కలుపు, రసాయన మందులు, పంట నూర్పిడికి మరో రూ.3,000 అదనపు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎకరాకు ఎనిమిది నుంచి పది క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా కేవలం మూడు నుంచి ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ఒక క్వింటాలుకు రూ.5,450 మద్దతు ధర ప్రకటించింది. ఎకరాకు ఐదు క్వింటాళ్ల చొప్పున రూ.27,000 అన్నదాతకు లభిస్తోంది. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో అన్నదాత లబోదిబోమంటున్నారు. పది క్వింటాళ్ల చొప్పున లెక్కిస్తే రూ.54,500 రావాల్సి ఉండగా కేవలం రూ.27,000 మాత్రమే వస్తోంది. దీనికి తోడు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయివేటు వ్యాపారులకు క్వింటాలుకు రూ. 3600కు విక్రయించాల్సి వస్తోంది.

**కొనుగోలు కేంద్రాలకు ప్రతిపాదనలు**

బుడ్డశనగ కొనుగోలు కేంద్రాలకు ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతి లభించగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.

**– పరిమళజ్యోతి, మార్క్‌ఫెడ్ అధికారి, కడప.**

**రూ.10 వేలు ప్రకటించాలి**

ఒక క్వింటాలుకు రూ.పది వేలు ధర కల్పించాలి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన ధర లేకపోవడంతో అమాంతం నష్టపోవాల్సి వస్తోంది. ఈసారి సాగు దశలో అధిక వర్షాల కారణంగా అరకొరగానే సాగు చేయాల్సి వచ్చింది. దిగుబడి అరకొరగానే వచ్చింది.

**– మహేశ్వరరెడ్డి, పెద్దపసుపుల, పెద్దముడియం**

**బుడ్డశనగ రైతును ఆదుకోండి**

బుడ్డశనగ రైతులను తక్షణమే ఆదుకోవాలి. ధరల స్థిరీకరణ నిధి సహాయంతో గిట్టుబాటు ధర అమలు చేయాలి. ఒక క్వింటాకు రూ.పది వేలు చెల్లించాలి. మార్క్‌ఫెడ్ సహాయంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**– డి.దస్తగిరిరెడ్డి, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, కడప.**

## పెన్షన్ సౌలభ్యాలు చెల్లించాలి : ఎస్‌టియు

**ప్రజాశక్తి–అమరావతి బ్యూరో :** ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన గ్రాట్యూటీ, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, జిఐఎస్ తదితరాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్‌టియు డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్, మల్లు రఘునాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూడు నెలలుగా గ్రాట్యూటీ చెల్లింపులు కూడా ఆపేశారని, కమ్యుటేషన్ మొత్తాన్నే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.


**UNIMONI FINANCIAL SERVICES LIMITED**

RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

**బహిరంగ ప్రకటన**

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా 20.02.2025 ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణగ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు వ్రుగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబడే బంగారు ఆభరణం బ్రాంచ్ పేరుతో పేర్కొన్నాం.

**Auction Centre Address & Loan Nos: VISAKHAPATNAM (VIS - Dno 47-13-6/1 Ratna Sree Complex, Ground Floor, Near Diamond Park, Visakhapatnam - 530016, Contact no : 9849992603) 2064952, 2113814, 2134366, 2114689, 2134522, 2134385, 2104475, 2142718, 2142737, 2143157, 2143163, 2146149. MACHILIPATNAM (MPM H. NO 18-10 FIRST FLOOR, TAGORE ROAD, OPP RYTHU BAZAAR MACHILIPATNAM - 521001, Contact No.9949634820) , 2115340.**

*(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)*



**shubham**

**శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీసు: 425, ఉద్యోగ్ విహార్ ఫేజ్ 4, గురుగ్రామ్-122015 (హర్యానా)

**Ph.: 0124-4212530/31/32, E-Mail : customercare@shubham.co Website : www.shubham.co**

**స్థిరాస్తి(ల) అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన**

రూల్ 8(6)/9(1) మరియు అనుబంధం-4-ఏ నిబంధనల ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ &ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద)

ఏదైతే దిగువ సంతకందారులు **శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ఇకపై కంపెనీ అని పిలుస్తారు) యొక్క అధీకృత అధికారిలో ఒకరు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్)లోని రూల్ 9తో చదవగల సెక్షన్ 13(2) కింద అందించబడిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు దిగువ కాలమ్ (ఇ)లో సూచించిన బాకీపడిన మొత్తాలను చెల్లించమని వారిని కోరుతూ వారిలో ప్రతి ఒక్కరిని వ్రాతపూర్వకంగా కాలమ్ (డి)లో పేర్కొన్న దిగువ తేదీలపై కాలమ్ (సి)లో సూచించిన పేరుగల రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేశారు.

రుణగ్రహీతలు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలకు మరియు సాధారణంగా ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు దిగువ కాలమ్(హెచ్)లో పేర్కొన్న తేదీలో రూల్స్ యొక్క రూల్ 9తో చదవగల చట్టంలోని చట్టంలోని సెక్షన్ 13(4) కింద నాకు అందించబడిన అధికారాలను వినియోగిస్తూ సదరు బాకీపడిన మొత్తాలను రికవరీ కొరకు దిగువ పేర్కొన్న కాలమ్ (ఎఫ్)లో వివరించిన కంపెనీ వద్ద తనఖాగా ఉంచిన ఆస్తిని స్వచ్ఛందంగా సరెండర్/ స్వాధీనతా తీసుకోబడును.

దిగువ కాలమ్(ఎఫ్)లో పేర్కొన్న ఆస్తులతో వ్యవహరించవద్దని రుణగ్రహీత ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరిస్తున్నారు మరియు ఈ ఆస్తులకు సంబంధించిన ఏవైనా లావాదేవీలు కాలమ్(జి)లో పేర్కొన్న మొత్తానికి **శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఇప్పుడు, రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలకు కూడా తెలియజేయబడింది, క్రింద పేర్కొన్న విధానం మరియు నిబంధనలు మరియు షరతుల ప్రకారం సీల్డు ఎన్వలప్‌లలో బిడ్‌లను ఆహ్వానించడం ద్వారా ప్రతి ఆస్తికి ఎదురుగా పేర్కొన్న ఆస్తులు కాలమ్(కె)లో పేర్కొన్న తేదీ, సమయం మరియు వేదిక వద్ద బహిరంగ వేలం ద్వారా విక్రయించబడతాయి.

| క్ర. సం. | దరఖాస్తు నెంబరు | దరఖాస్తుదారు పేరు & చిరునామా | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది | డిమాండ్ నోటీసు మొత్తం | ఆస్తి వివరాలు | ప్రస్తుత బకాయి మొత్తం (12.02.2025 నాటికి) | స్వాధీనతా తేదీ & రకం | రిజర్వ్ ధర | ఈఎండి(రూ.) (ఆర్‌పిలో 10%) | వేలం తేదీ, సమయం & ప్రదేశం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K |
| 1 | 0VPM23 0600000 5064798 | **యెన్ని యోగీశ్వరరావు, యెన్ని లక్ష్మీ,** 20-28-1, పెదగంట్యాడ, గాజువాక, టెంపుల్ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530044 | 22-10-2024 | ₹ 27,64,351/- | ఫ్లాట్ నెం.5, రెండవ అంతస్తు, జాబిలి రెసిడెన్సీ, సర్వే నెం.219/5, 8, 9 మరియు 14, ఫ్లాట్ నెం.112, డి.నెం 27-4-70/4, అసెస్ నెం.1086367096, ఎస్‌సి నెం.1705, కర్ణవానిపాలెం లేఅవుట్, కనితి గ్రామం, గాజువాక, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026 | ₹ 29,44,183/- | 28.12.2024 లాంఛనప్రాయ స్వాధీనతా | ₹ 28,33,600/- | ₹ 2,83,360/- | **21-03-2025 ఉ.10:00 నుండి సా.4:00 వరకు** 1వ అంతస్తు, ఆదిత్య ట్రేడ్ సెంటర్, 109, పాస్‌పోర్ట్ ఆఫీస్ పైన, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500038 |

గమనిక: కంపెనీకి ఉన్న సమాచారం మేరకు పై పేర్కొన్న ఆస్తిపై ఎటువంటి రుణభారం లేదు.

వేలం అమ్మకం ప్రకటన యొక్క నిబంధనలు మరియు షరతులు

**బిడ్లను ఆహ్వానించడం ద్వారా పబ్లిక్ వేలం యొక్క ప్రక్రియ మరియు నియమ& నిబంధనలు**

1) **ఆస్తిని 18-03-2025 ఉ.10:00 నుండి సా.4:00 గంటల వరకు తనిఖీ చేయవచ్చు.**
2) సర్ఫేసి చట్టం/రూల్స్ 2002లో నిర్దేశించిన షరతులకు మరియు ఆఫర్/బిడ్‌లోని షరతులకు లోబడి మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది అలాగే ఉద్దేశించిన/పాల్గొనే బిడ్డర్‌లు సమర్పించాల్సిన ఆఫర్/బిడ్ డాక్యుమెంట్‌లలోని షరతులకు లోబడి ఉంటుంది.
3) స్థానికంగా చెల్లించాల్సిన శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరున ధరావత్తును డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్‌తో పాటు దిగువ సంతకందారు కార్యాలయంలో సీల్డ్ ఎన్‌వలప్‌లో బిడ్లను సమర్పించబడతాయి. ధరావత్తుకు ఎటువంటి వడ్డీని కలిగి ఉండదు. బిడ్ ఫారమ్‌తో పాటు ప్రతిపాదిత బిడ్డర్ తన/ఆమె గుర్తింపు రుజువు/కెవైసి నిబంధనలు మరియు పాస్‌పోర్ట్ కాపీ, ఆధార్ కార్డ్, ఎన్నికల కమిషన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైన నివాస రుజువు మరియు ఆదాయపు పన్ను శాఖ జారీచేసిన పాన్ కార్డ్ కాపీని కూడా జత చేయాలి.
4) ధరావత్తుతో పాటు బిడ్‌ను సమర్పించడానికి చివరి తేదీ: **20-03-2025న ఉ.10.00గం.ల నుండి సా.4.00గం.ల వరకు**
5) చివరికి ఆస్తి ప్రతి ఆస్తికి వ్యతిరేకంగా సూచించిన రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించబడదు.
6) అమ్మకపు తేదీలలో, అలా స్వీకరించబడిన అన్ని బిడ్‌లు తెరవబడతాయి మరియు రిజర్వ్ ధర కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అత్యధిక బిడ్డర్ యొక్క బిడ్‌ను కంపెనీ ఆమోదించవచ్చు. అయితే వేలం సైట్‌లో వ్యక్తిగతంగా హాజరైన బిడ్డర్లు తమ బిడ్ ధరను కనిష్టంగా రూ.5,000/- (రూపాయలు ఐదువేలు మాత్రమే)కి లోబడి మరింత పెంచుకునే హక్కును కలిగి ఉంటారు మరియు అధిక బిడ్ ధరను ఆఫర్‌చేసిన సందర్భంలో కంపెనీకి అదే అంగీకరించే హక్కు ఆ తర్వాత, కొనుగోలుదారు అమ్మకపు ధరలో 25% (ఇరవై-ఐదు శాతం) డిపాజిట్ చెల్లించవలసి ఉంటుంది, ధరావత్తును సర్దుబాటు చేసిన తర్వాత, ఆ మొత్తం అందిన తర్వాత కంపెనీ ధృవీకరిస్తుంది బిడ్ యొక్క అంగీకారం. సమయం పొడిగింపు కోసం అభ్యర్థనను అధీకృత అధికారి తన స్వంత విచక్షణతో అనుమతించవచ్చు, అతను తగిన మరియు సముచితమైనదిగా భావించే అటువంటి నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉండవచ్చు. ఒక వేళ అత్యధిక బిడ్డరుదారు విఫలమైతే, వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించిన, అప్పుడు అత్యధిక బిడ్డర్ డిపాజిట్‌చేసిన డబ్బు జప్తు చేయబడుతుంది మరియు రెండవ అత్యధిక బిడ్డర్‌కు ఆస్తి అందించబడుతుంది. కొనుగోలు ధర యొక్క బ్యాలెన్స్ మొత్తాన్ని కొనుగోలుదారు దిగువ సంకతందారుకు చెల్లించాలి లేదా పేర్కొన్న ఆస్తి అమ్మకం ధృవీకరించబడిన పదిహేనవ రోజున లేదా పార్టీలు వ్రాతపూర్వకంగా అంగీకరించిన పొడిగించిన వ్యవధిలో చెల్లించాలి.
   చెల్లింపు డిఫాల్ట్‌గా & పైన పేర్కొన్న సమయానికి, కొనుగోలుదారు చేసిన ధరావత్తు మరియు/లేదా ఏదైనా ఇతర డిపాజిట్‌ను జప్తుచేయడానికి మరియు ఆస్తిని తిరిగివేలం వేయడానికి కంపెనీకి స్వేచ్ఛ ఉంటుంది. డిఫాల్ట్ అయిన కొనుగోలుదారు ఆస్తికి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను లేదా ఆ తర్వాత విక్రయించబడే మొత్తంలో ఏదైనా భాగానికి జప్తు చేస్తాడు.
7) కొనుగోలుదారు ద్వారా అన్ని చెల్లింపులు **శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** పేరున డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా చేయాలి.
8) పూర్తిగా విక్రయం పొందిన తర్వాత, కంపెనీ కొనుగోలుదారు పేరున విక్రయ ధృవీకరణ పత్రాన్ని జారీచేస్తుంది మరియు కొనుగోలుదారుకు ఆస్తిని స్వాధీనం చేస్తుంది.
9) షెడ్యూలులో వివరించిన స్థిరాస్తి అగ్ని లేదా దొంగతనం లేదా ఇతర ప్రమాదాలవల్ల నష్టం లేదా నష్టాలకు మరియు దిగువ సంకతందారు అధీకృత అధికారి ద్వారా అమ్మకం యొక్క ధృవీకరణ తేదీ నుండి ఇతర నష్టాలతో సహా అన్ని విధాలుగా కొనుగోలుదారు యొక్క ఏకైక బాధ్యతలో ఉంటుంది. కొనుగోలుదారు ఏ కారణంతోనైనా విక్రయాన్ని రద్దు చేయడానికి అర్హులు కాదు.
10) ధరావత్తుకు డిపాజిట్‌చేసిన డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్‌ను సఫలీకృతంకాని బిడ్డర్లకు తిరిగి ఇవ్వబడుతుంది.
11) అన్ని ప్రయోజనాల కోసం ఈ ఆస్తుల విక్రయం ఖచ్చితంగా 'ఎక్కడ ఉందో ఆధారం' మరియు "ఏ ప్రాతిపదికన మరియు ఎలాంటి రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన ఉంటుంది. పైన పేర్కొన్న ఆస్తులపై కంపెనీకి ఎలాంటి భారం ఉన్నట్లు తెలియదు.
12) పైన సూచించిన ఆస్తికి సంబంధించి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు, మ్యుటేషన్ ఛార్జీలు మరియు ఏవైనా ఇతర ఛార్జీలకు సంబంధించిన అన్ని ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి.
13) అధీకృత అధికారి అత్యున్నత ఆఫర్ లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లు/ బిడ్(లు)ని అంగీకరించడానికి కట్టుబడి ఉండరు మరియు ఏదైనా లేదా అన్ని బిడ్(ల)ని అసైన్‌మెంట్ లేకుండానే తిరస్కరించే హక్కు కంపెనీకి ఉంది.
14) బిడ్డర్‌లు లేదా వారి సక్రమంగా అధీకృత ప్రతినిధి కాకుండా ఇతరులెవరూ అధికార లేఖను సమర్పించిన తర్వాత విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి అనుమతించబడరు.
15) చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, ఆస్తిని విక్రయించడానికి నిర్ణయించిన తేదీకి ముందు, పైన పేర్కొన్న రుణగ్రహీతలు ఏ సమయంలోనైనా అన్ని బకాయిలు మరియు అన్ని ఖర్చుల ఛార్జీలు మరియు కంపెనీ వెచ్చించే ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే లేదా సెటిల్ చేసినట్లయితే, అప్పుడు ఆస్తి విక్రయించబడదు మరియు కాబోయే బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు కంపెనీకి వ్యతిరేకంగా ఎటువంటి బాధ్యత/క్లెయిమ్ లేకుండా వారికి తిరిగిఇవ్వబడతాయి.
16) "సి"&"ఎఫ్" కాలమ్‌లో పేర్కొన్న విధంగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8(6) మరియు అనుబంధం-4 ప్రకారం, పైన పేర్కొన్న రుణగ్రహీతలకు కూడా ఈ నోటీసు ఒక నోటీసుగా ఉంటుంది.
17) అమ్మకపు వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అనగా www.shubham.coలో అందించిన లింక్‌ని చూడండి.
18) మరింత సమాచారం, స్పష్టత లేదా ఏదైనా సహాయం కోసం సంప్రదించవచ్చు -**అధీకృత అధికారి-అనాదిపురం క్రిష్ణ, మొబైల్ నెం.8978727179.**

**తేదీ: 15-02-2025**
ప్రదేశం: గుర్గామ్

అధీకృత అధికారి
శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



TATA

**టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013.
శాఖ చిరునామా : డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

**స్థిరాస్తి యొక్క విక్రయం కొరకు నోటీసు**

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

**సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం నోటీసు**

**టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)**కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. **టిసిహెచ్ఎఫ్ఎల్** యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం **21-03-2025**న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి **"ఎక్కడ ఉందో అలాగే ఉంది"** మరియు **"ఉన్నట్లే"** మరియు **"ఏదైనా ఉంది"** ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. **ఇ -వేలం 21-03-2025న మ. 2 గం.లకు** . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్టును కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు : **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్,** డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 20-03-2025, సా.5గం.ల లోపు సమర్పించాలి. క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

| క్ర సం. | లోన్ అకౌంట్ నెం. | రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు / న్యాయ ప్రతినిధి / హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం | రిజర్వ్ ధర | బయానా మొత్తం | స్వాధీనతా విధానం | 12.02.2025 నాటికి బకాయి |
|---|---|---|---|---|---|---|---|
| 1. | TCHHL04 560001001 01854 & TCHIN045 600010010 2334 | **శ్రీ ఎద్దిశెట్టి శ్రీనివాస్ స్కిల్‌మైన్ టెక్నాలజీ కన్సల్టింగ్ సర్వీసెస్, దువ్వి, వి. శ్వేత** | ఒప్పందం నం. **TCHHL0456000100101854** క్రింద మీ ద్వారా చెల్లించవలసిన **బకాయి రూ.12,81,889/-** మరియు ఒప్పందం నం. **TCHIN0456000100102334** క్రింద మీ ద్వారా చెల్లించవలసిన **బకాయి రూ.44,361/-** మరియు **మొత్తం రూ.13,26,250/-** మరియు **06.09.2024** | **రూ. 33,00,000/-** (ముప్పై మూడు లక్షల రూపాయలు మాత్రమే) | **రూ. 3,30,000/-** (మూడు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) | **భౌతికం** | ఒప్పందం నం. **TCHHL0456000100101854** క్రింద మీ ద్వారా చెల్లించవలసిన బకాయి **రూ.1365726/- ఒప్పందం నం. TCHIN0456000100102334** క్రింద మీ ద్వారా చెల్లించవలసిన **బకాయి రూ.51260/-** మరియు **మొత్తం రూ.1416986/-** |
| **స్థిరాస్తి వివరణ :** విశాఖపట్నం జిల్లా మరియు ఆనందపురం రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, ఆనందపురం మండలం యొక్క సొంత్యం రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క సర్వే నం.12, 12-బి-2, 13-1, 13-2, 23-1, 23-1-ఎ ద్వారా కవర్‌చేయబడి విఎంఆర్‌డిఎ వైడ్ ఎల్ పి నం.36/2021/1167/విఎంఆర్‌డిఎ/డిపిఎంఎస్ ద్వారా ఆమోదించబడిన సుకృతి సంపతి-1 (ఫేజ్-3) లోని బేరింగ్ ప్లాట్ నం.65 మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 200 చ.గ.లు. లేదా 167.25 చ.మీ.లు. మరియు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నం.62, **దక్షిణం :** ప్లాట్ నం.64, **పడమర :** 12 మీ.లు. లే అవుట్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నం.64. | | | | | | | |
| 2. | TCHHL0456 0001002153 05 | **శ్రీ అచ్చిబాబు ఉరుకుటి, శ్రీమతి ఉరుకుటి బుచ్చమ్మ, శ్రీ ఉరుకుటి జయంత్** | **రూ. 58,36,704/-** (యాభై ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు **09.09.2024** | **రూ. 99,33,120/-** (తొంభై తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల ఒక వందా ఇరవై రూపాయలు మాత్రమే) | **రూ.9,93,312 /-** (తొమ్మిది లక్షల తొంభై మూడు వేల మూడు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) | **భౌతికం** | **రూ. 61,48,088/-** (అరవై ఒక్క లక్షల నలభై ఎనిమిది వేల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) |
| **స్థిరాస్తి వివరణ :** విశాఖపట్నం జిల్లా మరియు ఆనందపురం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, తాళ్లవలస గ్రామం మరియు పంచాయతీ యొక్క సర్వే నం.3/2పి, 3/3, 6/4ఎ, 6/4బి, 6/5,13/2పి ద్వారా కవర్‌చేయబడి ఉడా ద్వారా ఆమోదించబడిన 'గ్లోరియస్ గార్డెన్' యొక్క ఎల్.పి.నం.102/2016 శ్రీ.ఉరుకుటి అచ్చిబాబు మరియు శ్రీమతి.ఉరుకుటి జయంత్ పేరు మీద ఉన్న వైడ్ సెటిల్‌మెంట్ డీడ్ నం.2785/2023 ఫ్లాట్ నం.76 మొత్తం ఆ సైట్ కొలిచే పరిధి 413.88 చ.గ.లు. లేదా 346.05 చ.మీ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : **సరిహద్దులు: తూర్పు :** ఫ్లాట్ నం.91 నుండి 93- 88 అ.లు., **దక్షిణం :** లే అవుట్ సరిహద్దు 50 అ.లు., **పడమర :** 40 అ.లు. లే అవుట్ రోడ్డు 61 అ.లు., **ఉత్తరం :** ఫ్లాట్ నం.77- 50 అ.లు. | | | | | | | |

వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందేందుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయకూడదు, సంపాదించకూడదు లేదా సంపాదించడానికి ప్రయత్నించకూడదు. సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను :

**గమనిక : ఇ-వేలం 21-03-2025న మ.2.00 గం.ల నుండి 3.00 గం.ల మధ్యన ప్రతి 5 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://sarfaesi.auctiontiger.net ద్వారా జరుగుతుంది.**

**నియమాలు మరియు నిబంధనలు :**

1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును. **2)** ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయలు). 4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఇఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును. **5)** అధీకృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వ్ ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షీణిత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. 6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకమును వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. **7)** ఆస్తి యొక్క తనిఖీ **11-03-2025న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** ముందస్తు నియామకంతో చేపట్టవచ్చును. **8)** కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'ఆధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటీ ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది. **9)** పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను ఆస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను. **10)** పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్తిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తి దావాలు కోల్పోవలసి ఉంటుంది. **11)** పై పట్టిక ప్రకారం ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణభారాలు వివరాలు లేవు. ఆస్తి పన్ను, విద్యుత్ మొదలైన చట్టబద్ధమైన బాధ్యతల ప్రాంతాలతో సహా ఆస్తిపై భారాలకు సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలని ఉద్దేశించిన బిడ్డర్ సూచించబడ్డారు. **12)** ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్.4క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038 ఇ మెయిల్ : info@bankauctions.in లేదా మనీష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి: Manish.bansal@tatacapital.com** ని సంప్రదించవచ్చు. ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి. **13)** 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది.

**14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ https://shorturl.at/RcXue లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.**

**15)** దయచేసి **https://www.tatacapital.com/property-disposal.html** లింక్‌ని కూడా సందర్శించండి.

**దయచేసి గమనించండి-** టిసిహెచ్ఎఫ్ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
**తేది : 17.02.2025**

సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్